తెలుగు డిజిటల్ దినపత్రిక
# సిరి
...People Voice | www.siridaily.com
గురువారం, ఫిబ్రవరి 5, 2026 | సంపుటి-2 సంచిక-47 పేజీలు-16
The Largest Readers Local Digital Daily

## కాంగ్రెస్ కు ఓటేస్తే
# కష్టాల పాలవుతాం

- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం
- మెదక్ లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

15





## నువ్వు ముఖ్యమంత్రివా?
# లేక వీధి రౌడీవా?

- 11తేదీలోగా రైతు బందు ఇవ్వకపోతే రైతులు నీ చెడ్డీల తొండలు ఇడుస్తారు నిన్ను చీర్చి చింత కడతారు..
- గెలిచే దమ్ములేక మా అభ్యర్థులను ఎత్తుకెళ్తున్నారు.. వడ్డీతో సహా చెల్లిస్తాం గుర్తుపెట్టుకోండి
- తెలంగాణ కోసం పదవులను గడ్డిపోచల్లా విసిరేసిన మహానేత కేసీఆర్.. పీసీసీ పదవిని 50 కోట్లకు కొన్న చరిత్ర నీది
- తెలంగాణ కోసం పదవులులేదని కాదు.. ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్
- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

10

కాంగ్రెస్ పార్టీకి గెలిచే దమ్ములేక, ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించి, ప్రలోభపెట్టి పార్టీలు మారుస్తున్నారని మాజీ మంత్రి, హరీష్ రావు మండిపడ్డారు. బుధవారం మెదక్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషపై, పాలనపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి..నువ్వు ముఖ్యమంత్రివా? లేక వీధి రౌడీవా? అని అడుగుతున్నా. అవ్వతాతలు రూ. 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే లాగుల తొండలు వదులుతా అంటావా..? బాండ్ పేపర్లు రాసిచ్చి, అమ్మతోడు అని చెప్పి మోసం చేశావు కదా.. ఆడబిడ్డలు మహాలక్ష్మి రూ. 2500 అడిగితే 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటావా? ఇదేనా నీ సంస్కారం? నీ రౌడీయిజం సాగదు ఖబర్దార్ అన్నారు.. తెలంగాణ కోసం డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రి పదవులను గడ్డిపోచల్లా విసిరేసిన మహనీయుడు కేసీఆర్ అని గుర్తు చేశారు..

మెదక్, ఫిబ్రవరి 04(సిరిన్యూస్)



## ప్రజల మౌలిక సౌకర్యాల
# కల్పనకు కృషి

అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంతో గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

16

రామచంద్రాపురం(సిరి న్యూస్ 04): ప్రజల మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం రామచంద్రాపురం డివిజన్‌లో రూ. 40.70 కోట్ల తో చేపట్టుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ఆమె ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు, యూజీడీ, బాల విహార్, థీమ్ పార్కులు, రాయసముద్రం చెరువు సుందరీకరణ, మీట్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేశ్ తో కలసి శంఖుస్థాపన చేశారు.




13

## అక్రమ మట్టి రవాణా చేస్తున్న
# లారీల పట్టివేత


- తూప్రాన్ సిఐ రంగా కృష్ణ

## కేజీబీవి ఉద్యోగులకు
# టైంస్కేల్ వర్తింపజేయాలి

- మంత్రి వివేక్ వెంకట్ స్వామి కి వివరించిన రాష్ట్ర కేజీబీవీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు స్వరూప రాణి
- సానుకూలంగా స్పందించిన మంత్రి



11





# ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్తా



- సీఎం కెసిఆర్ నాయకత్వం లో తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి
- ఒకటవ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బొంది రజిని రవీందర్ గౌడ్
- వార్డులో విస్తృత ప్రచారం

**తూప్రాన్ ఫిబ్రవరి 04 సిరి న్యూస్** తూప్రాన్ ప్రజల ఆధారాభిమానాలు మరువలేనివి.తనను ఆశీర్వదించండి.. తూప్రాన్ మున్సిపాలిటీ ని మరింతంగా అభివృద్ధి చేస్తానని ఒకటోవార్డు బిఆర్ఎస్ అభ్యర్థి బొంది రజిని రవీందర్ గౌడ్ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా ఆమె వార్డు లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ల నాయకత్వం లో తూప్రాన్ మున్సిపాలిటీ అభివృద్ధి కై కృషిచేస్తానన్నారు. మున్సిపాలిటీ ఆవిర్భావించాక తన భర్త రవీందర్ గౌడ్ మొదటి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన నాటినుండి తూప్రాన్ మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. బిఆర్ఎస్ హయాంలోనే సమీకృత ఇంటిగ్రేటెడ్ మార్కెట్, 50 బెడ్ ల హాస్పిటల్, డివైడర్ లైటింగ్స్, ఓపెన్ జిమ్ వంటి ఎన్నో పనులు చేపట్టారన్నారు.సిసి రోడ్లు, డ్రైనేజి పనులు పట్టణమంతా చేపించమని తెలిపారు.అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చామన్నారు పేదలకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు అందించమని తెలిపారు. వార్డు ప్రజల ఆశీస్సులతో ముందుకు వస్తున్నానని, కారు గుర్తు పై ఓటేసి గెలిపించాలని ఆమె ఓటర్లను విజ్ఞప్తి చేశారు తూప్రాన్ ప్రజల పైన మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆధ్వర్యంలో ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరికీ ఉంటాయని ఆశీర్వదించి గెలిపించాలని బొంది రజిని రవీందర్ గౌడ్ కోరారు





# రామాయంపేట అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్‌తోనే భవిష్యత్ భరోసా
- క్షణం తీరిక లేకుండా ప్రచారం సాగిస్తున్న గజవాడ నాగరాజు గుప్తా
- 10 వార్డుల్లో కాంగ్రెస్ జెండా
- ప్రజల ఆశీర్వాదాలు, దీవెనలు కాంగ్రెస్ పార్టీ కే

*డి.జి. శ్రీనివాస శర్మ)*
***రామాయంపేట, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్)***

రామాయంపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. పట్టణ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విరామం లేకుండా చేపడుతున్న ప్రచారం ప్రజల్లో విశేష స్పందన రాబడుతోంది. ప్రతిరోజూ ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు, అందరిని ఆదుకొనే మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్తా రామాయంపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడానికి నిరంతరం కష్టపడుతున్నారు. ఈయనతో పాటు ఆయన భార్య బెజవాడ లావణ్య ఒకటో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. "అధికారం కాదు... అభివృద్ధే లక్ష్యం" అన్న నినాదంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ... రామాయంపేటను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రజల ముందుకు వస్తోంది. ఈ ఎన్నికల్లో రాజన్న గెలుపు తథ్యమని, ఆయన భార్య గజవాడ లావణ్య మున్సిపల్ చైర్మన్ అవుతుందని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయన సతీమణి లావణ్య మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేస్తూ, ఒకటో వార్డులో కౌన్సిలర్‌గా బరిలో నిలవడంతో ప్రచారానికి మరింత బలం చేకూరింది.

### ఈసారి రామాయంపేటలో పోటీ కేవలం గెలుపు—ఓటముల మధ్య కాదు

అభివృద్ధి - నిర్లక్ష్యం మధ్య
భరోసా - అనిశ్చితి మధ్య
ప్రజాసేవ - స్వార్థ రాజకీయాల మధ్య

అన్న భావన బలంగా వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రామాయంపేటకు స్వర్ణయుగం రావడం ఖాయమని, ప్రజల ఆశీస్సులతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు.

### లావణ్య ప్రచారానికి అపూర్వ స్పందన..

దళితవాడలో ఆమె చేపట్టిన ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు నీరాజనాలు పలుకుతూ, వృద్ధులు ఆశీర్వాదం అందిస్తూ, యువత ఉత్సాహంగా మద్దతు తెలపడం గమనార్హం. అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుండటం రామాయంపేటలో మార్పుకు సంకేతంగా మారింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జ్ మైపాల్ రెడ్డి పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రజల నమ్మకమే కాంగ్రెస్ పార్టీ బలం. సమస్యలపై రాజకీయం కాదు... పరిష్కారాలే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, ఉపాధి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో అభ్యర్థులకు ధైర్యం, అవగాహన కల్పించేందుకు మంత్రి వెంకటస్వామి బుధవారం నాడు రామాయంపేటకు విచ్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ "రామాయంపేట అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన దిశ చూపుతోంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, అభివృద్ధికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.







# రామాయంపేట అభివృద్ధే లక్ష్యం

**▪ పట్టణంలోని 5వ వార్డులో బిజెపి పార్టీ జోరుగా ఎన్నికల ప్రచారం**

**▪ ప్రతిరోజు విరామం లేకుండా ర్యాలీలు, సమావేశాలతో ప్రచారం హోరెత్తుతోంది.**

**▪ ఈ నేపథ్యంలో పబ్బ చంద్రకళ సత్యనారాయణ గుప్తా గెలుపు తథ్యమని స్థానికులు అభిప్రాయపడు తున్నారు.**

రామాయంపేట, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) విశ్వహిందూ పరిషత్ జిల్లా శాఖ అధ్యక్షుడు, సేవాగుణం కలిగిన వ్యక్తి పబ్బ సత్యనారాయణ గుప్తా సతీమణి పబ్బ చంద్రకళ రోజురోజుకూ ఎన్నికల ప్రచారాన్ని మరింత ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. 5వ వార్డులో మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్న ఆమెకు అన్ని వర్గాల ప్రజలు బ్రహ్మరథం పడుతు న్నారు. ప్రచారంలో భాగంగా ఆమెకు నీరాజనాలు చేస్తూ, పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా పార్టీ ఇన్‌చార్జులు రాగి రాములు, శ్రీనివాసరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామాయంపేట పట్టణ సమగ్ర అభివృద్ధే బిజెపి పార్టీ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారాలు చూపడమే బిజెపి పార్టీ విధాన మని తెలిపారు. ప్రజల విశ్వాసం, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘన విజయం సాధి స్తుందని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో వార్డు ఇంచార్జి నందిగామ సర్పంచ్ ఆకుల స్వప్న రమేష్ ,బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు రాగి రాములు ,బిజెపి మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుల చింతల శేఖర్, పట్టణ అధ్యక్షులు అవినాష్‌రెడ్డి ,పట్టణ ప్రధాన కార్యదర్శి మన్నే ప్రవీణ్ రాజ్ ,అక్కన్నపేట సర్పంచ్ బక్కయగారి యాదగిరి,వెలముల రమేష్, బిజెపి రాష్ట్ర నాయకులు వెలముల సిద్దరాములు, దయానంద రెడ్డి, మార్కు దోమకొండ రాములు మరియు,వైశ్య సంఘం,నాయకులు ఇతర నాయకులు పాల్గొన్నారు.









# రామాయంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గజవాడ లావణ్య నాగరాజు గుప్తా ముమ్మరంగా ప్రచారం

## నీరాజనాలు పలుకుతున్న ప్రజలు... గెలుపుపై పూర్తి విశ్వాసం

**రామాయంపేట, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్)**
రామాయంపేట మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి గజవాడ లావణ్య నాగరాజు గుప్తా గెలుపు ఖాయం అంటున్నారు. ఆమె చేపడుతున్న ప్రతి ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా మహిళలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు లావణ్యకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ప్రతిరోజు భారీ ర్యాలీ తీస్తున్నారు. భారీ మెజార్టీతో మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారు. రామాయంపేట పట్టణంలో ఆపదలో ఆదుకునే వ్యక్తిగా, ఎల్లవేళలా నేనున్నాను మీకు అంటూ భరోసా కల్పించే గజవాడ నాగరాజ్ గుప్తా సతీమణి కావడం పైగా ఆమె వ్యక్తిత్వం, సేవాభావం, ప్రజలకు అందుబాటులో ఉండే తీరే ఈ ఆదరణకు ప్రధాన కారణంగా మారింది. ఇదే ఎన్నికల్లో లావణ్య భర్త గజవాడ నాగరాజు గుప్తా ఏడవ వార్డు కౌన్సిలర్‌గా పోటీ చేస్తున్నారు. ఈ దంపతులిద్దరికీ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు.

### ఇద్దరిదీ గెలుపు సులభమేనని స్ధానికుల అభిప్రాయం

భార్యాభర్తలు ఇద్దరూ కలిసి ప్రతిరోజూ నిర్వహిస్తున్న ప్రచారం మరింత ఉత్సాహంగా, వేగంగా సాగుతోంది. ప్రజల సమస్యలను నేరుగా వింటూ, పరిష్కారాలపై స్పష్టమైన హామీలు ఇస్తూ ముందుకు వెళ్తున్నారు. ఒకటో వార్డు నుండి పోటీ చేస్తున్న గజవాడ లావణ్య గెలుపు తథ్యమని, అంతేకాకుండా ఆమె మున్సిపల్ చైర్మన్‌గా కూడా బాధ్యతలు చేపడుతుందని స్థానిక ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారు... ఈ సందర్భంగా గజవాడ నాగరాజు గుప్తా మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారాలతో రామాయంపేట ను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని ఆయన హామీ ఇచ్చారు... ప్రజలకు ఏది అవసరమో తెలుసుకొని, వారి ఇష్ట ప్రకారంగా పనులు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, పార్టీ పట్టణ అధ్యక్షుడు చింతల స్వామి, పార్టీ నాయకులు కల్వకుంట స్వామి, పిట్ల ప్రకాష్, విద్యాకర్ రాజు, యాద నాగరాజు, దేమే యాదగిరి, మధునాల స్వామి గౌడ్, తో పాటు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.









# 12 వ వార్డులో దూసుకెళ్తున్న కారు



**తూప్రాన్ ఫిబ్రవరి 04 సిరి న్యూస్**

తూప్రాన్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ తరఫున 12వ వార్డులలో బుధవారం రోజు ప్రచార రథం గడపగడప ప్రచారం నిర్వహించారు తూప్రాన్ పట్టణం అభివృద్ధి చెందిందంటే కేవలం తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మాజీ మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో మాత్రమే అని బొంది అరుణ వెంకట్ గౌడ్ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలు తప్పిందే కాకుండా గొప్పలకు పోతున్నారని అభివృద్ధి చేసింది ఏమీ లేదన 12వ వార్డులో ప్రచారం చేస్తున్న బొంది అరుణ వెంకట్ గౌడ్ ప్రజల నుండి బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని ప్రజలు కారు గుర్తు కె ఓటు వేస్తాం అంటూ ముందుకొచ్చి ప్రచారంలో తిరుగుతున్నారని బి ఆర్ ఎస్ పార్టీని గెలిపిస్తే అభివృద్ధి పథంలో 12 వ వార్డు రూపురేఖలు మారుస్తానని చెప్పారు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు గతంలో 11వ వార్డులో కౌన్సిలర్ గా గెలిచి బాధ్యతలు చేపట్టిన తర్వాత 11వ వార్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చేశానని అదేవిధంగా ఈ 12వ వార్డులో కూడా భారీ ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అని ప్రజలకు హామీ ఇచ్చారు బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే తూప్రాన్ మున్సిపాలిటీలో 200 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధి మాత్రమే కనిపిస్తుంది ఆమె అన్నారు ఆసుపత్రి ఇంటింటా తాగు నీరు వ్యవసాయం కోసం సాగు నీరు అందించిన ఘనత కేసీఆర్ దే అని బొంది అరుణ వెంకట్ గౌడ్ అన్నారు ప్రచారంలో బిఆర్ఎస్ నాయకురాలు తూప్రాన్ పట్టణ అధ్యక్షురాలు బొడ్డు రమ్య బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ బొంది వెంకట్ గౌడ్ నాయకులు యువకులు కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు





# రామాయంపేట 12వ వార్డులో టీఆర్ఎస్ జోరు

## ▪ ప్రజల మనసులు గెలుచుకుంటున్న పుట్టి విజయలక్ష్మి యాదగిరి

రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పుట్టి విజయలక్ష్మి యాదగిరి ప్రజల మధ్యకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇంటింటి ప్రచారం, ప్రత్యక్ష సంభాషణలతో ప్రజల మనసులను గెలుచుకుంటూ ఆమె సాగిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రతి చోటా మంచి స్పందన లభిస్తోంది.

ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వాటికి సాధ్యమైన పరిష్కారాలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు రావడమే పుట్టి విజయలక్ష్మి ప్రత్యేకతగా మారింది. ప్రచారంలో భాగంగా ఒక్కో ఇంటికి ఒక్కో నిమిషం కేటాయిస్తూ, ప్రజల సాధకబాధకాలను శ్రద్ధగా వింటున్నారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుద్ధ్యం, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను గమనించి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు.

ప్రతిరోజూ విరామం లేకుండా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు చేరువవుతున్న పుట్టి విజయలక్ష్మి యాదగిరి సరళమైన మాటతీరు, సేవ చేయాలనే నిబద్ధత ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. అధికారమే లక్ష్యంగా కాకుండా... ప్రజల కోసం పని చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆమె నడక అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటోంది.

యువత, మహిళలు, వృద్ధులు ఆమెకు మద్దతుగా నిలుస్తూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా మహిళా అభ్యర్థిగా ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ స్పందించడం వార్డులో విశేష ఆదరణకు కారణమవుతోందని స్థానికులు చెబుతున్నారు.

టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో 12వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని పుట్టి విజయలక్ష్మి యాదగిరి భరోసా ఇస్తున్నారు. "ప్రజల ఆశీస్సులే నా బలం... మీ నమ్మకమే నాకు శక్తి" అంటూ ఆమె చేస్తున్న పిలుపు ఓటర్లను ఆకట్టుకుంటోంది.

### *ఈసారి 12వ వార్డులో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా*

సేవాభావం
ప్రజలతో అనుబంధం
అభివృద్ధిపై నమ్మకం

అనే అంశాలపై సాగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పుట్టి విజయలక్ష్మి యాదగిరి గెలుపు సునాయాసమేనని, ఆమె విజయంతో వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.








# 6వ వార్డులో బి.ఆర్.ఎస్‌కి బ్రహ్మరథం పడుతున్న ఓటర్లు




**తూప్రాన్ ఫిబ్రవరి 04 సిరి న్యూస్** తుఫాన్ మున్సిపల్ పరిధి లోని 6వ వార్డులో కొక్కొండ సమతా కాశిరెడ్డి ప్రచారం జోరుగా సాగుతోంది జనం బ్రహ్మరథం పడుతున్నారు యువ నాయకుడు కల్మషం లేనటువంటి యువకుడు అందరితో కలిసి ఉండి కలవిడిగా తిరిగి వ్యక్తి కాశిరెడ్డి సమత లకు మద్దతు ప్రకటిస్తున్నారు ఆదరిస్తూ అక్కున్న చేర్చుకుంటున్న అమ్మలు అక్కలు అన్న తమ్ముళ్లు గౌరవ పెద్దలు ఆదరించి గెలిపించండి కాలనీలో రూపురేఖలే మార్చుకుందాం అభివృద్ధి పథంలో ముందు కెళ్దాం అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు సొంత ఖర్చులతో అవసరాన్నిబట్టి ఉపయోగించు కుందామని ఎలాంటి స్వార్థం దురాశ కమిషన్లు కు ఆశపడనని అవసరమున్న చోట అత్యవసరంగా చేయాల్సిన పనిని సొంత ఖర్చులతో నిర్మూలిస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నానని ఈ సందర్భంగా సమతా కాశిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గత పాలకులు చేసింది ప్రజలకు కనిపిస్తుందని వెనకటి సామెత ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లుగా 6వ వార్డులో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు ఎక్కడివి అక్కడే నీరు గారి పోతున్నాయని ప్రజలకు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అధికార పార్టీలో ఉండి చిన్నపాటి పనులు జరగకపోవడం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాయావి పార్టీల మాటలు నమ్మొద్దని కారు గుర్తుకే ఓటేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానంటున్న కొక్కొండ సమతా






కాశిరెడ్డి 6 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వెసి అందరూ ఆదరించి ఆశీర్వదించాలని కోరుకుంటున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జై కేసీఆర్ జై జై కేసీఆర్







## ఉంగరం గుర్తు అభ్యర్థి ఇంటింటి ప్రచారం

**తూప్రాన్ ఫిబ్రవరి 04 సీరి న్యూస్ :** తూప్రాన్ మున్సిపల్ 2వ వార్డు అభ్యర్థిగా ఆబోతు వెంకటేష్ యాదవ్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ తన గుర్తు ఉంగరం గుర్తుకు ప్రజలు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఆబోతు వెంకటేశ్ యాదవ్ ప్రజలలో ఉంటాను మీలో ఒకడిగా పనిచేస్తానని ఇంటింటి ప్రచారం నిర్వహించి భారీ జనాదరణ పొందుతున్న వెంకటేష్ యాదవ్ ను 2 వ వార్డు అభ్యర్థి గా గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ప్రచారం నిర్వహించారు





# ఆకుల సంగీత ఆంజనేయులు ఇంటింటి ప్రచారం







## కాంగ్రెస్ గెలుపుతోనే 12వ వార్డు అభివృద్ధి గెలుపే లక్ష్యంగా ముందుకు

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 4( సిరి న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ప్రజలు హస్తం గుర్తును ఆదరించి వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించుకోవడానికి తమకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ 12వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు కోరారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో భాగంగా 12 వార్డులో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు ఓటర్లకు తమకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. వార్డు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కాబట్టి కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించి తమ వాడును అభివృద్ధి పథంలో తీసుకపోతానని ఆమె తెలిపారు. ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్ల నిర్మాణం చేపట్టింది కేవలం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంటును మహిళలకు ఉచిత బస్సు సౌకర్యమును డ్వాక్రా గ్రూపు మహిళలకు వడ్డీ లేని రుణాలను కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే జరుగుతుందని ఈ పథకాలన్నిటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. 12వ వార్డులో అభివృద్ధిలో ముందుకు పోవాలంటే కేవలం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఆమె కోరారు.వార్డులలో ఇచ్చిన వాగ్దానాలు హామీలను నెరవేర్చడంతో చిత్తశుద్ధితో ముందుకు సాగుతానని ఆమె తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చడంలో సేవకురాలుగా పని చేస్తానని పారదర్శకంగా అందరి పట్ల సానుకూలంగా ఉంటూ వార్డు అభివృద్ధి ధ్యేయంగా ముందుకు పోతానని ఆమె తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు ఆకుల ఆంజనేయులు, వీరభద్ర స్వామి ఆలయ కమిటీ ధర్మకర్త వీరస్వామి యాదవ్, మద్దెటి బాలరాజ్ యాదవ్, మల్లేష్ యాదవ్, సాయి యాదవ్ ప్రవీణ్ యాదవ్, ప్రళద్, అంజి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.









# నువ్వు ముఖ్యమంత్రివా? లేక వీధి రౌడీవా?



- రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్
- 11తేదీలోగా రైతు బందు ఇవ్వకపోతే రైతులు నీ చెడ్డీల తొండలు ఇడుస్తారు నిన్ను చీర్చి చింత కడతారు..
- గెలిచే దమ్ములేక మా అభ్యర్థులను ఎత్తుకెళ్తున్నారు.. వడ్డీతో సహా చెల్లిస్తాం గుర్తుపెట్టుకోండి.
- తెలంగాణ కోసం పదవులను గడ్డిపోచల్లా విసిరేసిన మహానేత కేసీఆర్.. పీసీసీ పదవిని 50 కోట్లకు కొన్న చరిత్ర నీది.
- తెలంగాణ కోసం పదవులులేదని కాదు..ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్..
- కేసీఆర్ తెచ్చిన తెలంగాణ లేకపోతే.. ఆంధ్రా మోచేతి నీళ్లు తాగేవాడివి రేవంత్ రెడ్డి..





**మెదక్, ఫిబ్రవరి 04(సిరిన్యూస్)** కాంగ్రెస్ పార్టీకి గెలిచే దమ్ములేక, ఓడిపోతామనే భయంతో బీఆర్ఎస్ అభ్యర్థులను బెదిరించి, ప్రలోభపెట్టి పార్టీలు మారుస్తున్నారనీ మాజీ మంత్రి, హరీష్‌రావు మండిపడ్డారు.బుధవారం మెదక్ మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భాషపై, పాలనపై తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. హరీష్ రావు కామెంట్స్.. రేవంత్ రెడ్డి..నువ్వు ముఖ్యమంత్రివా? లేక వీధి రౌడీవా? అని అడుగుతున్నా. అవ్వ తాతలు రూ. 4000 పెన్షన్ ఎప్పుడు ఇస్తావ్ అని అడిగితే లాగుల తొండలు వదులుతా అంటావా..? బాండ్ పేపర్లు రాసిచ్చి, అమ్మతోడు అని చెప్పి మోసం చేశావు కదా.. ఆడబిడ్డలు మహాలక్ష్మి రూ. 2500 అడిగితే 'పేగులు తీసి మెడలో వేసుకుంటా' అంటావా? ఇదేనా నీ సంస్కారం? నీ రౌడీయిజం సాగదు ఖబర్దార్. తెలంగాణ కోసం డిప్యూటీ స్పీకర్, ఎమ్మెల్యే, ఎంపీ, కేంద్ర మంత్రి పదవులను గడ్డిపోచల్లా విసిరేసిన మహనీయుడు కేసీఆర్. కెసిఆర్ చెబితే మేము కూడా పదవులకు రాజీనామా చేసి ఆంధ్రా పాలకుల ముఖం మీద కొట్టినం. మరి నువ్వు? రాజీనామా చేయమంటే జిరాక్స్ పేపర్ పంపిన దొంగవు. తెలంగాణ ఉద్యమకారుల మీద తుపాకీ గురిపెట్టిన ద్రోహివి. కేసీఆర్ ప్రాణ త్యాగానికి సిద్ధపడి తెలంగాణ తెచ్చారు కాబట్టే నువ్వు ఈరోజు సీఎం కుర్చీలో ఉన్నావు. లేకపోతే ఆంధ్రాలో మోచేతి నీళ్లు తాగుతూ, బ్యాగులు మోసుకుంటూ బతికే వాడివి. కాంగ్రెస్ పార్టీకి గెలిచే సత్తా ఉంటే మా అభ్యర్థులను ఎందుకు ఎత్తుకెళ్తున్నారు? జనం మీకు ఓటు వేయరని అర్థమై.. పోలీసులతో బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి కండువాలు కప్పుతున్నారు . ఎవరెవరు అమ్ముడు పోతున్నారో, ఎవరు ఎందుకు ఎత్తుకుపోతున్నారో అందరినీ గుర్తుపెట్టుకుంటాం. సమయం వచ్చినప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తాం. ఇప్పటివరకు రైతు బంధు ఇవ్వలేదు. ఫిబ్రవరి 11వ తేదీలోగా రైతు బంధు పడకపోతే.. రైతులు నీ చెడ్డీల తొండలు తొడిగి ఏడిపిస్తారు. నిన్ను చీరిచింతకు చెండాడుతారు.రుణమాఫీ పేరుతో దేవుళ్లనే మోసం చేసిన ఘనుడివి నువ్వు. నీ అబద్ధాలను రైతులు నమ్మే స్థితిలో లేరు.మెదక్ జిల్లా కల నెరవేర్చింది కేసీఆర్. ఇక్కడికి కలెక్టర్ ఆఫీసు, ఎస్పీ ఆఫీసు, రైలు, నాలుగు లైన్ల రోడ్డు తెచ్చింది కేసీఆర్.ఘనపూర్ ఆయకట్టుకు నీళ్లు ఇచ్చింది మేము. సిద్దిపేటతో సమానంగా మెదక్‌ను అభివృద్ధి చేశాం. కాంగ్రెస్ వచ్చాక ఇక్కడ ఒక్క రూపాయి పని జరగలేదు. మెదక్‌లో ఓట్లు అడిగే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు. ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది వచ్చినా మీకు మీ హరీష్ అన్న ఉన్నాడు.. నేను చూసుకుంటా. కాంగ్రెస్ గుండా రాజకీయాన్ని, మోసాలను ఎండగట్టండి. బీజేపీకి 8 మంది ఎంపీలను ఇస్తే బడ్జెట్‌లో గుండు సున్నా ఇచ్చారు. కాబట్టి కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించండి. మెదక్ అభివృద్ధిని కొనసాగిద్దాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే లు పద్మదేవేందర్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ ఫరూక్ హుస్సేన్,తిరుపతి రెడ్డి,దేవేందర్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, బట్టి జగపతి, కొండన్ సురేందర్ గౌడ్,జీవన్ రావు, కౌన్సిలర్ అభ్యర్థులు, ఇంచార్జీలు, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం



- రామాయంపేట లో కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి వెల్లడి

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించనుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వచ్చిన మెజారిటీ మాదిరి గానే, ప్రస్తుతం జరుగుతున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగిస్తుందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఒక దోపిడీ పార్టీగా మారిందని ఆయన ఆరోపించారు. టీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల కష్టసుఖాలను అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. కుటుంబ పాలనతో పాటు లక్షల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని తెలిపారు. అందుకే గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారాన్ని అప్పగించారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా పాలన సాగిస్తామని వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు. ఇదే సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విస్తృతంగా అవినీతి, అక్రమాలు జరిగాయని ఆరోపించారు. కాంగ్రెస్ పాలనలో ఇటువంటి అవినీతికి ఎలాంటి తావు లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి పాటుపడుతుందని తెలిపారు. మెదక్ జిల్లాకు అన్ని జిల్లాల కంటే ఎక్కువ నిధులను ఎమ్మెల్యే రోహిత్ రావు సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు ఈ సమావేశంలో మున్సిపల్ ఇంచార్జ మహిపాల్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు.. ఆంజనేయులు గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సరాపు యాదగిరి, రమేష్ రెడ్డి, అమర్ సేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జామియా మస్జిద్ లో "షబ్ ఏ బరాత్" సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

**నార్సింగి, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** ముస్లింలు ఎంతో మహత్తరమైన రాత్రి గా భావించే రాత్రి షబ్ ఎ బరాత్. ఈ రాత్రి ముస్లింలు మసీదుల్లో సామూహికంగా ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. వచ్చే సంవత్సరం వరకు జరిగే జననాలు, మరణాలు, అందరికీ అంద బోయే భోగాల వివరాలను అల్లాహ్ ఈ రాత్రి దేవదూతలకు అందిస్తారని నమ్మకం. అలాగే మృతి చెందిన వారిలోని పెద్ద సంఖ్య లో పాపులను క్షమించి, వారికి స్వర్గ ప్రాప్తి కలగ చేస్తాడని నమ్ముతారు. అందుకే తమకు తమ ఆత్మీయులకు సకల మానవాళి కి మేలు జరగాలని, పూర్వీకులకు మోక్షం జరిగి స్వర్గ లోక ప్రాప్తి కలగాలని మసీదుల లో జాగారం చేసి ప్రార్థిస్తారు. అనంతరం రాత్రి వేళలో ఖబ్రస్తాన్ కు వెళ్లి మరణించిన వారి స్వర్గ లోక ప్రాప్తి కోసం ప్రార్థనలు చేస్తారు. మండల పరిధిలోని అన్ని మసీదుల ను మంగళవారం షబ్ ఎ బరాత్ సందర్భంగా రంగు రంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పట్టణ కేంద్రంలోని జామియా మస్జీద్ లో కూడా ప్రత్యేక ప్రార్థనలు, మస్జిద్ లో ఖురాన్ అభ్యసిస్తున్న బాల బాలికల తో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జామియా మస్జీద్ అధ్యక్షుడు ఎండీ చాంద్ ఖురేషి అధ్యక్షతన ఏర్పాట్లు చేశారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న పిల్లలకు బహుమతులను అందజేశారు. షబ్ ఎ బరాత్ పర్వ దినాన మస్జిద్ ఆవరణలో ఆధ్యాత్మిక వాతావరణంలో ప్రత్యేక కార్యక్రమం కోసం పిల్లలకు తర్ఫీదు నిచ్చిన మస్జిద్ ఇమామ్ అహ్మద్ రజా ను సన్మానించారు. చిన్న పిల్లలు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనడం పట్ల పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ కమిటీ అకౌంటెంట్ సలీం షేక్, బాబు ఖురేషి, గుల్ఫోజ్, ఫరీద్, జమీర్, గౌస్, బాఖర్ పాషా, జహీర్, ముజీబ్, ఏజాజ్ గ్రామ మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య



**తూప్రాన్ ఫిబ్రవరి 04 సిరి న్యూస్ :** తూప్రాన్ మండలం కోనయ పల్లి గ్రామానికి చెందిన నర్రా సుస్మిత 10 వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కొనయపల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకున్న ఘటనతో గ్రామమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడడంతో ఏమి జరిగిందో తెలియని అయో మయ పరిస్థితిలో తల్లి తండ్రులు నర్రా విట్టల్ వసంతల వ్యవసాయ పనులు ముగించుకుని వచ్చే సరికి బిల్డింగ్ పైన ఉన్న రూములు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న కుమార్తె సుస్మిత ఆత్మహత్యకు కారణాలు తెలియాల్సి ఉంది...

# కేజీబీవి ఉద్యోగులకు టైంస్కేల్ వర్తింపజేయాలి

- మంత్రి వివేక్ వెంకట్ స్వామి కీ వివరించిన రాష్ట్ర కేజీబీవీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు స్వరూప రాణి
- సానుకూలంగా స్పందించిన మంత్రి



**సంగారెడ్డి, ఫిబ్రవరి 4, (సిరి న్యూస్) :** తెలంగాణ లో పని చేస్తున్న కే జీ బీ వీ ఉద్యోగుల కు టైం స్కేల్ వర్తింప జేయాలని రాష్ట్ర కే జీ బీ వీ ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు ఈ స్వరూప రాణి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మెదక్ నుండి హైదరాబాద్ వెళ్తున్న రాష్ట్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి కీ ఒక వినతి పత్రం కూడా అంద జేశారు. సమస్యలను దాదాపు అరగంట సేపు విన్న మంత్రి త్వరలోనే మీ సమస్యల కు పరిష్కారం వస్తుందని హామీ ఇచ్చారు. కేజీబీవీ సిబ్బంది అందరం మేము అందరం కలవాల్సిన పరిస్థితి వచ్చిందని చెప్పారు. తాము త్వరలోనే మంత్రి ని హైదరాబాద్ లో కలుస్తమని ఆమె ఆ తర్వాత తెలిపారు.

# చదువుతోపాటు క్రీడలలో ప్రతిభ కనపరచాలి

- గుమ్మడిదల ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి



**గుమ్మడిదల, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** యువకులు చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రతిభను కనపరచాలని గుమ్మడిదల ఎస్సై లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు అండర్ 16 ఉమ్మడి మెదక్ జిల్లా వాలీబాల్ శిక్షణ శిబిరం ముగింపు సందర్భంగా బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయి క్రీడలలో పాల్గొని మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ ఏ కృష్ణ, మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ కె రవీందర్, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.







### యాసంగి రైతు భరోసా వెయ్యకుండా

# ఓటు అడిగే నైతిక హక్కు లేదు

- **మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**
- **మాజీమంత్రి సమక్షంలో పార్టీలో చేరిన వివిధ పార్టీల నాయకులు**

**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 4 (సిరి న్యూస్) :** యాసంగి రైతు భరోసా వెయ్యకుండా క కాంగ్రెసోళ్లు ఓటు అడిగే నైతిక హక్కు లేదు మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మంగళవారం గుమ్మడిదలలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివిధ పార్టీల నుండి కార్యకర్తలు పార్టీలో చేరిన సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ గుమ్మడిదల మున్సిపాలిటీలో జరుగుతున్న మున్సిపల్ ఎన్నికలలో మెజార్టీ స్థానాలు బి ఆర్ ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి ఏ ఒక్కటి కూడా అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీయాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎలాంటి అభివృద్ధి చేసిందని ఈ మున్సిపాలిటీ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు కోల్పోయిందన్నారు. స్థానిక నాయకులు అందరూ కలిసికట్టుగా పనిచేసి అభ్యర్థులను గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ను ఓడించి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను విజయం సాధించే దిశగా ముందుకోవాలని ఆయన కోరారు.అవకాశం రాని అభ్యర్థులకు పార్టీలో సముచిత న్యాయం కల్పించి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే వారికి సముచిత న్యాయం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మాణిక్యం, పటాన్చెరువు నియోజక వర్గ ఇన్చార్జ్ ఆదర్శ్ రెడ్డి, రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి కుమార్ గౌడ్, పార్టీ యువ నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆకుల సత్యనారాయణ, సూర్యనారాయణ, వాసుదేవ రెడ్డి, దేవేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# ప్రైమరీ పాఠశాల ప్రహరీ పనులు ప్రారంభం



**శివ్వంపేట్ ఫిబ్రవరి 4 ( సిరి న్యూస్):** శివ్వంపేట మండల కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీ ప్రాథమిక పాఠశాలకు, ప్రాథమిక పాఠశాల ఉసిరి కాపల్లి, ఉపాధి హామీ పథకం విధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు అయినందున ప్రహరీ గోడను ప్రారంభించిన నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిట సునీత లక్ష్మారెడ్డి మరియు సర్పంచ్ రాజపేట వెంకటేశ్వర్, మగ్రి సుజాత కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ ఇసుగారి గారి మల్లేష్, సురేందర్ రెడ్డి, ప్రహరీ గోడ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ తాజా మాజీ జడ్పీ కో ఆప్షన్ మన్సూర్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణ గౌడ్ మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ గౌర్రె వెంకటరెడ్డి, గ్రామ శాఖ ముద్దగళ్ళ లక్ష్మీ నరసయ్య, సీనియర్ నాయకులు కృష్ణారావు, శ్రీనివాస్ గౌడ్, స్కూలు ఉపాధ్యాయురాలు, సీనియర్ నాయకుడు కొతపేట యాద గౌడ్ బసంపల్లి రామ గౌడ్, వార్డు సభ్యులు, ముయ్యడి ముత్యాలు, కామల్య గారి మల్లేశ్వరి నర్సింహులు, షేర్పల్లి నరేష్, పెద్దగోని శ్రీనివాస్ గౌడ్ రెడ్డిపల్లి సరూపఅశోక్, కొవ్వురి యాదగిరి, మరియు మాజీ వార్డు సభ్యులు బాసంపల్లి పోచ గౌడ్, కొవ్వురి వెంకటేష్, వంజరి కొండల్, ముయ్యడి సింహం, కుంట రాజు, కామ్లయ్యగారి లక్ష్మీనారాయణ, మరియు పి ఎం జి యువసేన సభ్యులు దొడ్ల అశోక్, పైనం యాదగిరి, గొట్టిముక్ల వెంకటేష్, బాసంపల్లి సుదర్శన్ గౌడ్, పత్రాల త్రినేష్ గౌడ్, కాముని నగేష్ పత్రాల రాజు, కామల్యగారి ఆనంద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ శంకుస్థాపన చేసిన**

**సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్**

శివంపేట మండలం టిక్యా దేవమ్మగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని దేవమ్మ గూడెం, టిక్యా తండా ప్రాథమిక పాఠశాల లకు 10 లక్షల చొప్పున ప్రహరీ గోడ శంకుస్థాపన చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తేజస్విని రాజేందర్ నాయక్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్, ఉపాధ్యాయులు తాండవాసులు తదితరులు పాల్గొన్నారు..



# అక్రమ మట్టి రవాణా చేస్తున్న లారీల పట్టివేత

▪ తూప్రాన్ సిఐ రంగా కృష్ణ

**తూప్రాన్ ఫిబ్రవరి 04 సిరి న్యూస్ :** మనోహరాబాద్ మండల కేంద్రమైన తుమ్మకుంట ప్రాంతం, నుండి అక్రమంగా మట్టి తరలిస్తున్న 5 టిప్పర్లు 1 హిటాచి యంత్రం సపోర్టింగ్ ట్రాలీ లారీని పోలీసులు స్వాధీనం పరుచుకున్నారు ఈ వాహనాలు అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తున్నట్లు గుర్తించామని వాహనాల డ్రైవర్లు పైన యజమానులపై కేసు నమోదు చేశామని ఈ కేసును వాహనాలను యజమానులను డ్రైవర్లను కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుందని ప్రజలు చట్టాన్ని గౌరవించి ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడకూడదని పోలీసులు తెలిపారు అనుమతి లేకుండా సర్కిల్ పరిధిలో ఎక్కడ అక్రమ రవాణా జరిగిన సమాచారం ఇవ్వాలని ఇసుక నల్ల మట్టి ఇటుక బట్టీలకు తరలించడం అనుమతులు లేకుండా తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కోర్టుకు డిపాజిట్ చేయడం జరుగుతుందని ఇతర ఖనిజాలను తరలించడం చట్టవిరుద్ధమని భవిష్యత్తులో ఇలాంటి పనులు జరిగితే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని తూప్రాన్ సిఐ రంగాకృష్ణ హెచ్చరించారు





# కాంగ్రెస్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటుంది

- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేసిచూపుతాం
- మెదక్ జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి

**మెదక్ ప్రతినిధి:ఫిబ్రవరి 04(సిరి న్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపిస్తే మెదకు అభివృద్ధి చేసే బాధ్యత తాము తీసుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపుతామని జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం మెదక్, రామయంపేట పట్టణంలోని కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు.గత ప్రభుత్వం పదేళ్లపాటు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందిస్తున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పేరుతో గత ప్రభుత్వం రూ.65 వేల కోట్లను మింగిందని విమర్శించారు.ప్రజలకు మంచి భోజనం అందాలనే ఉద్దేశంతో సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పారు. పదేళ్లపాటు బీఆర్ఎస్ ప్రజలను మభ్యపెట్టిందని విమర్శించారు. అర్హులైన వారందరికీ పెన్షన్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మెదక్ నియోజకవర్గానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మెడికల్ కాలేజీ ద్వారా స్థానిక విద్యార్థులు డాక్టర్లుగా మారాలని ఆకాంక్షించారు. 14,15వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులు నరేష్, లక్ష్మిలను చేయి గుర్తుపై ఓటేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్లపాటు ఇళ్లు ఇస్తామని చెప్పి ఇవ్వలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు అందించామని చెప్పారు. గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో రేషన్ కార్డులు ఇచ్చిందన్నారు. ఇచ్చిన కార్డుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందరినీ సమానంగా చూసే ప్రభుత్వమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో గత



ప్రభుత్వం రైతు బంధు అమలు చేసిందన్నారు. గతంలో నియోజకవర్గానికి రూ.2000 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. అనంతరం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ ఏడు పాయల ప్రాంతానికి గతంలో ఏ సీఎం రాలేదని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి రూ.35 కోట్ల అభివృద్ధి నిధులు ఇచ్చారని చెప్పారు. మెదక్ చర్చికి గత ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని, సీఎం రేవంత్ రెడ్డి రూ.29.30 కోట్ల నిధులు మంజూరు చేశారని తెలిపారు. వరదల సమయంలో ప్రభుత్వం సహాయక చర్యలు చేపట్టిందని, బాధితులకు పరిహారం అందించిందన్నారు. సీఎం రేవంత్‌కు అభివృద్ధి చేయాలనే కసి ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పట్టణాల అభివృద్ధి చెందాలంటే కేవలం కాంగ్రెస్ హయాంలోనే సాధ్యమైన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మాజీ కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.







# కాంగ్రెస్ కు ఓటెస్తే కష్టాల పాలవుతాం


- మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయం
- మెదక్ లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి





**మెదక్ ఫిబ్రవరి 04 (సిరిన్యూస్) :**<గత ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి కష్టాలు తెచ్చుకున్నామని, మున్సిపల్ ఎన్నికల్లో ఆ తప్పిదం చేయకుండా బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుధవారం మెదక్ మున్సిపల్ పరిధిలోని 1,2,3,4 వార్డులో అభ్యర్థులు చెప్యాల. రాజవ్వ సంజీవ్,ఎరుకల. ఎల్లయ్య,కొట్టాల.లలితమ్మ విశ్వం, ధర్మశెట్టి.స్వరూప లతో కలిసి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు.అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు ఎరువులు సకాలంలో అందజేస్తూ ఇబ్బందులు లేకుండా చూసారని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కోసం రైతులు బారులు తిరు తున్నారని చెప్పారు.మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి నీరు సరఫరా చేసి మహిళల ఇబ్బందులను తీర్చాలని గుర్తు చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో నీటి సమస్య తీవ్రంగా ఉన్న పట్టించుకునేవారు లేకుండా పోయారని ఆరోపించారు.కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు.కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను నేడు ప్రజలు గుర్తు చేసుకుంటూ బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటేస్తామని అంటున్నారని వెల్లడించారు. ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు రూ.2 వేల పింఛన్లు రూ.4 వేలు చేస్తానని ఇవ్వలేదని, ఇండ్లు ఇస్తామని ఇవ్వలేదని, స్కూటీలు రాలేదని, తులం బంగారం ఇవ్వలేదని, మహిళలకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదని,రూ.5 లక్షల విద్యా గ్యారెంటీ ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి రాలేదని ప్రజలు అంటున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మాట తప్పి, ప్రజలను మోసం చేసి, మభ్యపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖచ్చితంగా ఈ మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ జెండా ఎగరవేయడం ఖాయమని తెలిపారు.ఎమ్మెల్యే సొంత నిధులతో అభివృద్ధి చేస్తున్నామని, అనాధలను ఆదుకుంటున్నామని ప్రచారం చేశారని అభివృద్ధి ఎక్కడ జరిగింది, ఎవరిని ఆదుకున్నారని ప్రశ్నించారు. కేసులు పెడతామని భయభ్రాంతులకు కూడా చేస్తే ఇక్కడ భయపడే వారు ఎవరు లేరని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్తు ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మాజీ కౌన్సిలర్లు కొట్టాల. విశ్వం,భీమారి కిషోర్,వార్డ్ ఇంచార్జిలు హవేళిఘనాపూర్ సర్పంచ్ మ్యాకల.సాయిలు,ఉప సర్పంచ్ వడ్ల రాజు,వార్డు ఇంచార్జ్లు సుదర్శన్,రవీందర్, మోహన్ నాయక్,నాగరాజు, రామచంద్ర రెడ్డి శ్రీహరి,పట్టణ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .





• అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంతో గ్రేటర్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

# ప్రజల మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి

**రామచంద్రాపురం(సిరి న్యూస్ 04) :** ప్రజల మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బుధవారం రామచంద్రాపురం డివిజన్‌లో రూ. 40.70 కోట్ల తో చేపట్టుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను ఆమె ప్రారంభించారు. కమ్యూనిటీ హాల్స్, సీసీ రోడ్లు, యూజీడీ, బాల విహార్, థీమ్ పార్కులు, రాయసముద్రం చెరువు సుందరీకరణ, మీట్ మార్కెట్ తదితర అభివృద్ధి పనులకు డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత, రామచంద్రపురం డివిజన్ కార్పొరేటర్ పుష్ప నగేశ్ తో కలసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ గ్రేటర్ పరిధిలోని కాలనీలలో ప్రజలకు అవసరమైన మౌలిక సౌకర్యాలను కల్పించేందుకు ప్రత్యేక కృషి చేశామని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా జీహెచ్ఎంసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావడం సంతోషకరమైన అంశమని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ ఐదేళ్లు అందరి సమన్వయంతో బల్దియాను అభివృద్ధి పథంలో నడిపామన్నారు. కార్పొరేటర్ పుష్ప నగేశ్ మాట్లాడుతూ రామచంద్రాపురం ప్రజలకు సేవ చేసే అవకాశం దొరకడం అదృష్టంగా భావి



స్తున్నానన్నారు. అధికారులు, స్థానిక లీడర్లు, కాలనీ ప్రతిధుల సహకారంతో డివిజన్‌లోని సమస్యలన్నింటినీ పరిష్కరించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి, కురుమ సంఘం నాయకుడు నగేశ్ యాదవ్, ఆర్ ఆర్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ వెన్నవరం మల్లారెడ్డి, సుధాకర్ రెడ్డి, ప్రమోద్ గౌడ్, రాకేశ్ రాజ్, సంతోష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

## మేయర్ ముందే ఇరు వర్గాల ఘర్షణ :

ఆర్సీపురంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించడానికి వచ్చిన మేయర్ విజయలక్ష్మి పర్యటనలో ఇరు వర్గాల గర్షణ వల్ల కొంత సేపు ఉద్రిక్తత ఏర్పడింది. వాటర్ వర్క్స్ పక్కన ఉన్న దేవాలయ స్థలం విషయంలో రెండు వర్గాలు మేయర్ ముందే బాహాబాహికి దిగారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడడంతో పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు. సంబంధిత స్థలం దేవాలయానికి చెందిందని ఓ వర్గం చెబుతుండగా, అదే స్థలం ఓ కుల సంఘానికి కేటాయించారని మరో వర్గం వాదించడంతో గొడవ మొదలైంది. రెండు వర్గాల వారు మేయర్ విజయలక్ష్మికి సమస్యను వివరిస్తుండగా కొంత ఘర్షణ జరగడంతో ఆమె అక్కడి నుండి వెళ్లిపోయారు. అదే సమయంలో ఆర్సీపురం పీహెచ్‌సీ ఎదురుగా ఉన్న కల్లు కాంపౌండ్‌ను వెంటనే అక్కడి నుండి తీసి వేయాలని కాలనీ వాసులు ధర్నా నిర్వహించారు. మేయర్ అక్కడికి చేరుకోగానే బీఆర్ఎస్ నాయకుడు గోవింద్ ఆధ్వర్యంలో కొంతమంది కల్లు కాంపౌండ్ ముందు బైఠాయించి నినాదాలు చేశారు. కాలనీ మధ్యలో కల్లు కాంపౌండ్‌తో చాలా సమస్యలు ఏర్పడుతున్నాయని, అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

